**కథ**

ఇండియా వస్తున్నామని కన్‌ఫర్మ్ కాగానే, మొదట గుర్తువచ్చిన వ్యక్తి–హేమంత.

నాలుగేళ్ళ క్రింద మేము బోస్టన్‌కి వచ్చాక, నాలుగు నెలలపాటు, తన నుండి రెగ్యులర్‌గా ఇ-మెయిల్స్ అందుతూండేవి.

'అంతా సజావుగానే సాగుతోంది' అనుకున్న స్టేజిలో హఠాత్తుగా కమ్యూనికేషన్ ఆగిపోయింది.

# ప్రేమంటే ఏమిటంటే...

కారణం తెలియక ఆందోళన పడుతూండగా దాదాపు ఆరు నెలల తర్వాత హఠాత్తుగా మెయిల్ అందింది.

అదే ఆఖరుది.

''పల్లవీ! నా అంచనా తప్పింది. నేను మోసపోయాను! జీవితంలో అతి ముఖ్యమైన పెళ్ళి విషయంలో అచితూచి ఆలోచించి, నిర్ణయం తీసుకోనందుకు తగిన మూల్యం చెల్లించబోతున్నాను...''

కొద్దిసేపు ఏమీ అర్థం కాలేదు.

తర్వాత, తనని కాంటాక్ట్ చెయ్యాలన్న నా ప్రయత్నాలన్నీ విఫలం అయాయి. అవతలివైపుఏం జరుగుతోందో తెలియని అయోమయావస్థలో మూడు సంవత్సరాలు గడపటం ఎంత కష్టతరమో, ఎంత ఒత్తిడితో కూడుకున్న అనుభవమో తెలిసి వచ్చింది.

అన్నీ హేమంత ఆలోచనల ప్రకారం జరిగి వుంటే, ఈపాటికి, డెన్వర్‌లోని కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ఇంజనీరుగా ఉద్యోగం చేస్తూండేది.

కానీ అలా జరగలేదు.

రాజీవ్‌తో పెళ్ళయ్యింది. అక్కడే సెటిల్ అయిపోయింది.

దానికి ముఖ్యకారణం నేను. తన జీవితంలో సమస్యగా పరిణమించిన విషయానికి పరోక్షంగా...ఊహు..ప్రత్యక్షంగా నేనే కారణం కావటం భరించలేని విషయం.

నాలుగేళ్ళ మునుపటి గతాన్ని తలుచుకుంటే...

★★★

నేనూ, హేమంతా బి.టెక్‌ను మా పేర్ల చివర తగిలించుకున్న తొలి రోజులు. రెక్కలు కట్టుకుని స్టేట్స్‌కి ఎగిరిపోవాలని, నిరంతర పరిశ్రమతో రెండు చేతులా ధనాన్ని ఆర్జించాలని, ఆ సంపాదనతో మాతృభూమిలో 'స్వర్గాన్ని' నిర్మించాలని కలలు కంటున్న రోజులు.

వాటిని నిజం చేసుకునే ప్రయత్నంలో కనిపించిన ప్రతి విదేశీ ఉద్యోగానికీ అప్లై చేస్తూండే వాళ్ళం.

కరిక్యులమ్ విటె, పర్సనల్ ఇంటర్వ్యూ, టెలిఫోనిక్ ఇంటర్వ్యూ, అప్లికేషన్లు, వీడియో రెస్యూమ్‌లు, సెమినార్లు, వర్క్‌షాపులు, బ్రౌజింగులు, నెటింగ్‌లు...అప్పటి మా జీవితం ఇదే!

అదే సమయంలో మాతోపాటుగా చదువుకున్న మా క్లాస్‌మేట్ ఒకరు, హాబీగా మోడలింగ్ చేస్తూండేవాడు.

**హేమంత లేని జీవితం ఎలా వుంటుందన్న వూహే అతడిని ఇంత బలహీనపరిచిందంటే, మగవాడినన్న అహాన్ని కూడా వదిలిపెట్టించి, ఇద్దరు ఆడపిల్లల ముందు కన్నీరు కార్పించిందంటే...నేనిక ఊహించలేకపోయాను.**

షూటింగ్ చూడాలన్న ఆసక్తితో, అతడితోపాటు స్టూడియోకి వెళ్ళినప్పుడు పరిచయమయ్యాడు రాజీవ్!

అసోసియేట్ స్థానం నుండి, డైరెక్టరు స్థాయికి ఎదగాలన్న కోరికతో, అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, గుర్తింపుకోసం తాపత్రయపడుతూ తనలోని టాలెంట్‌ను ప్రదర్శించాలని తపిస్తూండేవాడు.

ఒకే వయసు వాళ్ళం కావటం, మేము ఎన్నుకున్న రంగాలలో విజయం సాధించడానికి కృషి చేస్తున్న వాళ్ళం కావడంతో, మా పరిచయం, కేవలం పరిచయమన్న గడప దగ్గర ఆగిపోకుండా, స్నేహమనే గదిలోకి ప్రవేశించింది.

రాజీవ్-తెల్లగా, ఎత్తుగా, అందంగా వుండేవాడు. అయితే, హేమంత అతడివైపు ఆకర్షించబడటానికి అది కారణం కాదని నేను నిశ్చయంగా చెప్పగలను.

బిడియంగా, ఇంట్రావర్ట్‌లా అనిపించే రాజీవ్ జీవితపు నేపథ్యం, హేమంతకి అతడిపట్ల అభిమానాన్ని సాధించిపెట్టింది.

పెళ్ళి కావలసిన ఇద్దరు చెల్లెళ్ళు, తొమ్మిది చదువుతున్న తమ్ముడు, ఇల్లు కదిలిరాని తల్లి, వీరి పట్ల బాధ్యతను నిర్వర్తిస్తూనే, తన వ్యక్తిగత ఇష్టాలను నెరవేర్చుకోవడం కోసం, శ్రమనోర్చుకుంటూ అతడు చేస్తున్న కృషికి హేమంత ఇంప్రెస్ అయింది.

భిన్న ధృవాలు ఆకర్షించబడతాయన్న సూత్రాన్ని అనుసరిస్తూ, సాత్వికంగా, మృదువుగా కనిపించే రాజీవ్, డైనమిక్‌గా, డామినేటింగ్‌గా కనిపించే హేమంత వైపు ఆకట్టుకోబడ్డాడు.

అతడితో పరిచయమైన కొన్ని వారాలకనుకుంటాను, ఒక సాయంకాలం మాటల మధ్య ''రాజీవ్, కెరీర్‌కి ప్రాణమిస్తాడు!'' అంది.

''అందుకేగా మీరు దగ్గరవుతూన్నదీ!'' వెంటనే అన్నాను.

''అంటే?'' చురుగ్గా చూసింది.

''ఆలోచనలు, అభిప్రాయాలు కలిసిన స్నేహం, ఎంత బలమైన బంధంగా రూపుదిద్దుకుంటుందో చెప్తున్నాను!''

హేమంత అప్పటికేమీ మాట్లాడలేదు.

మరో నెల తర్వాత హఠాత్తుగా అంది. ''రాజీవ్ అమాయకుడు. తను ఎదుటివారిచేత ఉపయోగించుకోబడుతున్నాడన్న సంగతిని కూడా గ్రహించలేనంత అమాయకత్వం..ఎలా బ్రతుకుతాడో?''

''అందుకని?'' అడిగాను.

''ఏవిటి అందుకని?''

''అందుకని, అతడి బాధ్యతని నీవు తీసుకోబోతున్నావా?''

''నాకర్థం కావట్లేదు!'' తన స్వరంలో ఆశ్చర్యం ధ్వనించింది.

''ఎక్కడ చూసినా మీ ఇద్దరే అన్న కామెంటు ఈమధ్య తరచుగా వింటున్నాను. మీరు ఈ అసోసియేషన్‌కి ఎవరికి తోచిన అర్థాలు వాళ్ళు చెప్పుకుంటున్నారు!''

''రాజీవ్‌కి తన హక్కులని అధికారయుక్తంగా పొందటం తెలియదు పల్లవీ! సలహాలు, సూచనల ద్వారా, ఆ ధైర్యాన్ని నేను ఇస్తున్నాను, అంతే!

ఇలాంటివి ఇంకా ఎదుర్కో ండా వుండటానికే, అతడి పి.ఎ.గా పార్ట్‌టైమ్ ఉద్యోగాన్ని ఇమ్మ న్నాను! టెంపరరీగా అనుక అతడో స్థాయికి వచ్చేదాకా!''

''దానితోపాటు మరో కామెంటు కూడా విన్నాను హేమా!''

''ఏవిటది?'' అనుమాన గా చూసింది.

''ఇల్లీగల్ వైఫ్ అన్నది! నికి లీగల్ స్టేట స్‌ని ఇవ్వదలుచుకున్నావా?''

''నో!నో! నెవర్!'' వెంట చెప్పింది.

''అదేవిటి?'' ఆశ్చర్యం చూసాను.

''నీకు తెలుసుగా! న కెరీర్ ప్రాణంతో సమానం! ఎవ్వరికోసమూ ను దాన్ని బలి చేయ దలుచుకోలేదు!''

''నీ భర్తగా రాజీవ్ కూ స్టేట్స్‌కి రావచ్చు కదా! నీకు ఉద్యోగం దొరికిం ''

కళ్ళు కిందికి వాల్చుకుం , ''రాజీవ్ విదేశా లకి వెళ్ళదలుచుకోలేదు.''

'అప్పుడే ఆ విషయాలు కూడా చర్చించుకు న్నారా?' అన్న ప్రశ్నని మనస లోనే బలవంతంగా నొక్కిపట్టాను.

''అతడు తన కీర్తిని, సంపదని, హోదాని ఇక్కడే సంపాదించు కోవాలను కుంటున్నాడు. తన కెరీర్‌ని ఇక్కడే నిర్మించుకోదలుచుకున్నాడు. ఒక సక్సెస్‌ఫుల్ దర్శకుడిగా పే తెచ్చుకోవటం అతడి చిన్న నాటి కల! దానికోసం ఎంతకాలమైనా ఎదురు చూస్తాడు, ఎంత శ్రమ అయినా భరి స్తాడు, ఏమైనా చేస్తాడు!''

హేమంతని తరచి ప్రశ్నించవలసిన అవసరం లేకపోయింది. తను రాజీ వ్‌ని ఇష్టపడుతోందని, అత డితో జీవితాన్ని ముడివేసు కోవటం పట్ల అభ్యంతరం లేదని, రూఢి అయింది.

కాకపోతే, తన కెరీర్‌ని రెండో స్థానానికి తోసివెయ్యలే పోతోంది.


నేనర్థం చేసుకోగలను, రాజీవ్‌కి తన కెరీర్ 'చిన్ననాటి కలైతే' హేమంత అది చిన్నతనం నుంచీ 'ఎదుగుతూ వస్తూన్న కల' రేపో మాపో కాబోతూన్న నిజం!

★★★

నాకు విదేశాల్లో ఉద్యోగం తే రాలేదుకానీ, బోస్టన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూన్న రుడు మాత్రం దొరికాడు.

కమల్ మృదుస్వభావం, తెలివితేటలు నచ్చ డంతో నేనూ ఒప్పుకున్నాను.

ఉద్యోగ ప్రయత్నాలతో విసిగిపో యిన నాకు, ప్రశాంతమైన గృహజీవితాన్ని




## అర్చన రాంపల్లి

అందంగా వర్ణించి చెప్పే వాడు కమల్. దానికెప్పు డైతే ఆకర్షితురాలిన య్యానో, రెండు పడ వల్లో ప్రయాణం సులభం కాదని నిర్ణయించుకుని, నా కెరీర్‌కి మంగళహారతి పాడేసి శుభం పలికేసాను.

వివాహం మరో రెండు వారాలుందనగా కార్డు ఇవ్వ టానికి, హేమంత ఫ్లాట్‌కి వెళ్ళాను.

రాజీవ్ కూడా అక్కడే ఉన్నాడు. అతడే తలుపు తీసాడు.

హోరాహోరీ వాగ్యుద్ధం జరిగిన దానికి సూచనగా ఇద్దరి ముఖాలూ ఆవే శంతో ఎర్రబడి వున్నాయి.

''రండి సమయానికి వచ్చారు! మీ స్నేహితురాలికి మీరైనా నచ్చచెప్పండి! ప్లీజ్'' వేడికోలుగా చెప్పాడు.

''ఏవిటి? ఏం జరిగింది?'' నా ఆదుర్దాని పట్టించుకోకుండా, తన పనిలో మునిగిపోయింది హేమంత.

నాలుగు క్షణాలు ఎదురు చూసి, అతడే చెప్పాడు. ''నెల క్రితం ఏదో ఇంటర్వ్యూకి అటెండ్ అయ్యిందట కదా! ఉద్యోగం వచ్చింది. ఇప్పుడు నన్ను వదిలి స్టేట్స్ వెళ్లిపోతానంటోంది!''

''ఉద్యోగమా? ఎక్కడా?'' సంతో షంగా అడిగాను.

రాజీవ్ చిన్నబుచ్చుకోవటం స్పష్టంగా తెలి సింది.

తమాయించుకుని చెప్పాను, ''తను చిన్న ప్పటి నుంచి, చదువు, ఉద్యోగం, ఆర్థిక స్వాతంత్ర్యం...ఇవే వూపిరిగా ఎదిగిం దండి.''

నా మాట పూర్తికాకుండానే అన్నాడు, ''తన ప్రేమే ఊపి రిగా, ఇప్పుడు నేను బతు కుతున్నానండీ!''

అతడి భావోద్రేకం చూస్తే, నాకు ఆశ్చర్యం వేసింది. పరిశీలనగా చూసాను. రాజీవ్ క్రాఫ్ చెదిరి, దిగులుతో ముఖం పీక్కుపోయి, బాధతో కళ్ళు ఎర్రబడి వున్నాయి.

''పోనీ మరొకసారి ఆలోచించకూడదా హేమా?'' సందేహిస్తూనే నెమ్మదిగా అడిగాను.

ఆమాత్రం 'సపోర్ట్' దొరికేసరికి, రాజీవ్ ముఖంలో కాస్త కళ కనిపించింది.

''నేను నిజాయితీగా చెప్తున్నాను! హేమంతను

నేను ప్రేమిస్తున్నాను. తనకోసం అ. సరమైతే, నా తల్లిని చెల్లాయిలని, నా కుటుంబం ుత్తాన్ని వది లేసి రమ్మన్నా వచ్చేస్తాను! హేమంత లేని జీవితాన్ని నేను వూహించలేను. నాకంటూ గు ంపు వస్తూం దంటే, తనే కారణం! హేమంత న స్ఫూర్తి. నా ఉత్తేజం. నా ఆలోచన. నా ఆశయం నా కీర్తి. నా ఆధారం. నా సర్వస్వమూను. '' అ తరకూ నిబ్బ రంగా మాట్లాడినవాడు కాస్తా బ్రేక్ అయి, చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వె , ఏడ్చేసాడు. నేను అప్రతిభురాలినై నిలబడిపోయ ను.

రాజీవ్ ఎంత వేదనని అనుభవిం న్నాడో అర్థం అయింది.

హేమంత లేని జీవితం ఎలా వుంటుందన్న వూహే అతడినింత బలహీనపరిచిం ంటే, మగవా డినన్న అహాన్ని కూడా వదిలిపెట్టిం , ఇద్దరు ఆడ పిల్లల ముందు కన్నీరు కార్పించి నంటే...నేనిక ఊహించలేకపోయాను.

★★★

ఆ సాయంకాలం రాజీవ్ వెళ్ళిపో యాక, తనని కన్విన్స్ చెయ్యాలన్న ఉద్దేశ్యంతో ాత్రంతా నేను హేమంత ఫ్లాట్‌లోనే ఉండిపోయా ు.

హేమంత కూడా ద్వైదీభావం ే సతమతమ వుతూండటం, నా ఉద్దేశ్యానికి వ ెంత బలాన్ని చేకూర్చింది.

ముందు వాదించినా, గంటలు గడిచినకొద్దీ, తన పట్టుదలని సడలించుకుని, ేను చెప్తున్నది శ్రద్ధగా వినడం మొదలుపెట్టింది.

ఆఖరుకి అన్నాను, ''జీవితంల కెరీర్ ముఖ్య మైనదే! కానీ ప్రేమ..నీ మనసుకు నచ్చి, దగ్గరైన వ్యక్తికి నీ పట్ల గల ప్రేమ...అంతక టే విలువైనది, ముఖ్యమైనది అని నాకనిపిస్తోంది. స్వానుభవంతో చెప్తున్నాను. ఒక్కసారి ప్రేమ అన్న గావనలోకి పరి పూర్ణంగా అడుగుపెట్టి, ప్రపంచా అప్పుడు పరి శీలించు. నువ్వు ప్రాధాన్యతని ఇచ్చి ఆలోచిస్తున్న విషయాలు ఎంత అల్పమైనవో అర్థ అవుతుంది.

చాలా పాత మాట! కానీ అ క్షర సత్యాలైన మాట ఒకటి గుర్తు చేసుకో! నువ్వు ప్రేమించిన కెరీ ర్‌కన్నా నిన్ను ప్రేమించిన రాజీ నీకు ఎక్కువ ఆనందాన్ని ఇస్తాడ ఆలోచించి నిర్ణయం తీసుకో! భ వ్యత్తులో విచారించకూడ నిర్ణయం!''

నాకు చేతనైనది, సమంజస నుకున్నది, నేను చెప్పానన్న సం ప్తితో మౌనం వహించాను.

ఎట్టకేలకు హేమంత ఒప కుంది.

''రాజీవ్ కూడా ఇ చెప్పాడు!'' అంది నవ్వి.

''ఏది ''

''కెరీర్ తాత్కాలిక ఆనందాన్నిస్తుందనీ, తన ప్రేమ మాత్రం శాశ్వత ఆనందాన్నిస్తుందనీ!''

★★★

హేమంత, రాజీవ్‌ల పెళ్ళయిన మూడు వారా లకి నేను బోస్టన్ ప్రయాణమయ్యాను. తను ఈ-మెయిల్స్ ద్వారా తమ ప్రోగ్రెస్‌ని వివరిస్తూం డేది.

తన సంపాదన పెట్టుబడిగా రాజీవ్ చేత మొదలు పెట్టించిన ప్రొడక్షన్ కంపెనీ గురించి వ్రాసిందొకసారి. స్పాన్సర్డ్ ప్రోగ్రామ్‌లకి బిడ్ పంపించిందనీ, అది ఆమోదించబడిందనీ, ఆ ప్రోగ్రాం టెలికాస్ట్ అవుతూన్న సమయంలో లభ్య మైన కమర్షియల్ టైమ్ ద్వారా రాజీవ్ లక్షల్లో సంపాదించాడనీ, ఆ ఆనందంలో హేమ తనని ఎప్పటికీ విడిచి వెళ్ళకుండా పాస్‌పోర్ట్‌ను, వీసా కాగితాలు చింపేసాడనీ, అతడంత ఏమోషనల్‌గా ప్రవరించగా చూసి చాలా కాలమైందనీ..తను వ్రాసిన రోజున, నేను ఆనందోద్వేగానికి గుర య్యాను.

నేను చేసినది మంచిపనే అని విశ్వసిస్తున్న సమ యంలో వివరన అందుకున్న మెయిల్ పెద్ద షాక్!

★★★

ఏదో అలికిడైనట్లయి మెలకువ వచ్చింది.

''జెట్‌లాగ్ నుంచి సద్దుకోవడానికి రెండు, మూడు రోజులు పడుతుంది!'' ఎవరితోనో అంటోంది అమ్మ.

''నిద్రలేచాక, నేను వచ్చి వెళ్ళానని..''

ఒక్క ఉదుటున లేచి కూర్చున్నాను. గాలికన్నా వేగంగా ముందు గదిలోకి దూసుకుని వెళ్ళాను.

హేమంత!

అప్పుడే సోఫాలోంచి లేస్తోంది. నన్ను చూడ గానే నవ్వింది. ''బాగున్నావా పల్లవీ?''

''నిన్ను..నిన్ను ఏం చేసినా పాపం లేదు!'' జీర పోతూన్న గొంతుతో ఆవేశంగా చెప్పాను.

''మూడేళ్ళు...ఎలా గడిపానో తెలుసా? నీ నుంచి కమ్యూనికేషన్ కోసం ఎలా ఎదురు చూసానో తెలుసా?''

''హాయిగా నిద్రపోతోంది! నాకోసం ఎదురు చూసిందిట చూడండి ఆంటీ! తనని వెతు క్కుంటూ వచ్చింది నేనే కదా!''

అమ్మ నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

హేమంత దగ్గరికి వెళ్ళి, తన చేయందుకుని లాగి కూర్చోబెట్టాను. ''చెప్పు! ఏమయ్యింది? మోసం ఏవిటి? మూల్యం చెల్లించడం ఏవిటి?''

''అంత బాగా గుర్తున్నాయా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''అక్షరం..అక్షరం!''

''ఇప్పుడే చెప్పాలా?'' ఇబ్బందిగా చూసింది.

''వెంటనే!''

గుండె నిండుగా వూపిరి పీల్చుకుంది. ''మా పెళ్ళయిన తొమ్మిది నెలలకి, రాజీవ్ నన్ను వదిలి వెళ్ళిపోయాడు!'' నిశ్చలంగా చెప్పింది.

''వాట్! ఎందుకని?''

''సినిమాల్లో అవకాశం వచ్చింది. వెళ్ళిపో యాడు!''

''ప్లీజ్! అర్థం అయ్యేలా చెప్పు.''

''ఇది నా కార్డ్! సాయంకాలం ఇంటికి రా! తీరిగ్గా మాట్లాడుకుందాం!'' నా మాట వినిపించు కోకుండా లేచి నిలబడింది.

★★★

''ఇల్లు చాలా అద్భుతంగా వుంది! జూబ్లీహి ల్స్‌లో ఇంత పెద్ద ఇల్లంటే మాటలు కాదు!'' చుట్టూ పరికించి అభినందనగా చెప్పాను.

''అవును! మాటలు కాదు!'' ఒప్పుకుంది హేమంత, ''జయరామ్ కట్టించాడు! ప్లాన్ కూడా అతడిదే!''

''జయరామ్ ఎవరు?''

''నా భర్త! రాజీవ్‌కి రాగిణిని పరిచయం చేసిన వాడు!''

ఉలిక్కిపడ్డాను.

''ఏమంటున్నావు నువ్వు?'' అయోమయంగా అడిగాను.


''నాకన్నా రాగిణే తనకి ఎక్కువ ఉపయోపడు తుందనుకుని, తనతో రాజీవ్ వెళ్ళిపో యాక, అతడికి డైవోర్స్ ఇచ్చి, నేను పెళ్ళి చేసుకున్న వ్యక్తి జయరామ్!''

అకస్మాత్తుగా తెలుస్తూన్న నిజాలన్ని టినీ జీర్ణం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ కొద్దిసేపు మౌనంగా వుండిపోయాను.

నెమ్మదిగా తలఎత్తి, ఒక్కక్షణం తనని తేరిపార చూసి, ''థాంక్‌గాడ్! నువ్వు కోలుకున్నావు!''

''కోలుకోక! ఇంకా ఏడుస్తూ వుంటాననుకున్నావా?''

''షటప్! నా ఉద్దేశ్యం అది కాదు!''



"నాకు తెలుసు కదా!'' హేమంత ముఖం మీద చిరునవ్వు మాయమయి ంది.

''ఏడ్చాను పల్లవీ! క న్రరు మున్నీరుగా అంటారు చూడు! అచ్చు లాగే మదినిండా గూడుకట్టుకున్న బాధ ది వరకూ అదే పని చేసాను. జీవితాంతం తోడ ంటాననీ, శాశ్వత ఆనందాన్నిస్తాననీ వాగ్దానం చే న వ్యక్తి, తన ప్రేమ తాత్కాలికమేనని, నిరూపించ కుంటూ, తన కెరీర్‌ని ఎదిగించుకోవడానికి వెం పోతున్నాడని తెలిసిన రోజు తట్టుకోలేకపోయా ం.

కానీ చాలా తొందరగా కే తేరుకున్నాను. అతడి మనస్తత్వాన్ని పూర్తి ఎనలైజ్ చెయ్యకుండా, నిజానిజాలు తెలు ుకునే ప్రయత్నం చెయ్యకుండా తెలివి తక్కువ నిర్ణయం తీసుకున్నందుకు ఈ పరిస్థితిని ఎదు ర్కొని తీరాలనుకున్నాను.''

''ఇందులో నాకూ భాగ వుంది!'' గిల్టీగా అన్నాను.

''కాదు పల్లవీ! నువ్వు న్ను కన్విన్స్ చేసి వుండకపోయినా, చివరికి నేన తీసుకునే నిర్ణయం అదే అయివుండేది! కారణం ప్రేమ! అతడినంత మనస్ఫూర్తిగా ఇష్టపడ్డాను. ఆ ఇష్టంలోపడి, కళ్ళు, చెవులు, మెదడు...వే నీ పనిచెయ్యనివ్వలేదు. తర్వాత అర్థమైంది...అ తడు నవ్వితే నవ్వి, ఏడిస్తే ఏడ్చి, ఆనందిస్తే ఆనం ంచి, అతడి గెలుపు నా గెలుపనుకుని, అతడి ఓ మి నా ఓటమనుకుని, నా ఉనికినే మర్చిపోయి జీవించడం...ఎంత తప్పో తర్వాత అర్థం అయ్యిం .

కుటుంబాన్ని వదిలి వ స్తానని వాగ్దానం చేస్తే, పాతికేళ్ల రక్తసంబంధాల ు తెంచుకోడానికి సునాయాసంగా సిద్ధపడ్డవా ు, పాతిక నెలలు కూడా పూర్తికాని బంధానికి ంతకాలం కట్టుబడి వుంటాడని ఆలోచించకపోవడ ...నా పొరపాటు!

నువ్వే నా స్ఫూర్తి, ఉత్తేజం అని అతడేదో చెప్తే మెదడుకి పని చెప్పకుండా, అ డికి అవసరమైనది ఒక గైడా? ఒక కౌన్సిలరా? బ్లిక్ రిలేషన్స్ ఆఫీసరా? పర్సనల్ అసిస్టెంటా? ఇవన్నీ కల్పిన ఆల్ ఇన్ వన్‌లా చౌకగా దొరికే భార్యా అన్నది ఆలోచించకపోవడం... ుమ్మా టికీ నా పొరబాటు!

స్థిరమైన సంపాదన లే ివాడు కనుక డబ్బునివ్వలేడు. పిరి ివాడు కనుక భద్రతనివ్వలేడు. పగల రాత్రి తేడా లేకుండా శ్రమించాల్సిన ొడుగుతోన్న దశలో వున్నాడు కనుక ంపానియన్‌షిప్‌ను ఇవ్వలేడు.

ఈ 'ఏమీ ఇవ్వలేని వ్యక్తి' 'అన్నీ ఇవ్వాల'ని తాపత్రయపడటం అన్నిటి కన్నా పెద్ద పొరబాటు!

ఎప్పుడూ ఇస్తూండటం నా బాధ్యత; ఎప్పుడూ తీసుకుంటూండటం-ఆధారపడటం అత ి ప్రేమ.

తెలివైన ఓ పదహారేళ్ళ అమ్మాయికి కూడా అర్థమయ్యే ఈ విషయం ఇరవై రెండేళ్ల నాకు అర్థం కాకపోవడమేమిటి...నా మూర్ఖత్వం కాకపోతే!

అతడు నన్ను ప్రేమిస్తే, అతడి కెరీర్‌ని వదలుకుని నాకోసం వస్తాడు. నేను అతడిని ప్రేమిస్తే, నా కెరీర్‌ని వదులుకుని అతడి దగ్గరికి వెళతాను. ఇద్దరం ఒకరినొకరం ప్రేమించుకుంటే..మధ్యేమార్గంలో వుండే మూడో దారి కోసం వెతుకుతాం! ఈ చిన్న విషయాన్ని తెలుసుకోకుండా, ఎప్పుడూ 'గివింగ్ సైడ్'న నేను, 'రిసీవింగ్ ఎండ్'న వుండి అతను, సంవత్సరంపాటు అస్తవ్యస్తమైన జీవితాన్ని గడిపాం!''

''కమల్ కోసం నా కెరీర్‌ని వదలుకున్నందుకు నేనెప్పుడూ విచారించలేదు హేమా! అలాంటి సంతృప్తికరమైన జీవితాన్ని నీవూ అనుభవించాలనుకున్నాను!''

''నువ్వలా భావించడంలో తప్పు లేదు పల్లవీ! కమల్‌ది నిజాయితీతో కూడుకున్న కమిట్‌మెంట్ అయివుంటుంది. రాజీవ్‌ది అవసరం కోసం ఏర్పడ్డ ప్రేమ! తేడా వుంది కదా!''

''రాగిణి విషయమేమిటి?''

''చెప్పానుగా! నాకన్నా మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, నాకన్నా మంచి పొటెన్షియల్, నాకన్నా మంచి సర్కిల్ వున్న అమ్మాయి. తనని హీరోయిన్‌ని చెయ్యాలన్న కండిషన్ మీద ఆ అమ్మాయి అతడిని, ప్రొడ్యూసర్లని 'ఒప్పించాలన్న' నిబంధన మీద అతడు ఆ అమ్మాయిని, కాంట్రాక్ట్ మారేజ్ చేసుకున్నారు! నా అభిప్రాయం ప్రకారం, ఇద్దరూ సుఖపడతారు!''

''జయరామ్ ఎవరు?''

''రాజీవ్ దూరమైన తర్వాత అండగా వున్న వ్యక్తి. నా దుఃఖాన్ని సగం చేయాలని, సుఖాన్ని రెట్టింపు చేయాలని తపించిన వ్యక్తి! కన్నీళ్ళు చాలా విలువైనవి! రాజీవ్ కోసం ఖర్చు పెట్టి వాటి విలువని తగ్గించవద్దని రెచ్చగొట్టి స్వంత కెరీర్‌ని స్వయంకృషితో నిర్మించుకుని..'ఇదీ నేను!' అని నిరూపించుకోమని ప్రోత్సహించిన వ్యక్తి.''

''అతడి ప్రమేయం లేకపోయినా, నువ్వు ఇదే చేసి వుండేదాని వనుకుంటున్నాను.''

''అవును! కానీ నాకు నచ్చిన రంగంలో! రాజీవ్ పరిచయం చేసిన రంగంలో కాదు!''

''అంటే?''

''చూస్తావుగా!''

''అయితే, ఆ కృతజ్ఞతతోనేనా పెళ్ళి చేసుకున్నావు?'' కాదని అనిపిస్తూన్నా, నెమ్మదిగా అడిగాను.

''కృతజ్ఞతా? కాదు! ఎంతో ఇష్టంతో కొంచెం కసితో! ఇష్టం జయరామ్ మీద, కసి రాజీవ్‌మీద! నా జీవితంలో రాజీవ్‌కున్న ప్రాధాన్యత ఇది అని తెలియజేయడానికి, తనని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నానని జయరామ్‌తో చెప్పినప్పుడు, అతడు గట్టిగా నవ్వాడు! ఆ నవ్వులోని భావాన్ని గ్రహించగానే అతడి పైన ప్రేమ కలిగింది! ఆ ప్రేమతోనే పెళ్ళి చేసుకున్నాను...''

''ప్రేమా?'' ఉలిక్కిపడ్డాను.

''అవును ప్రేమే! నువ్వు నవ్వినా సరే! అది ప్రేమే! ఒక వ్యక్తి మీద కలిగిన ప్రేమ చచ్చిపోయి, మరో వ్యక్తి మీద ప్రారంభం అవటానికీ మధ్య ఇంత గాప్ వుండాలి, లేదా ఇంతకాలం పట్టాలి అన్న రూలేమైనా వుందా?''

''లేదు! లేదు'' వెంటనే చెప్పాను. ''కానీ ఏ ధైర్యంతో, చేసుకున్నావని?''

''నా విజయం ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో, ఒక నిజాన్ని తెలుసుకున్న ఎన్‌లైటెన్‌మెంట్ ఇచ్చిన ధైర్యంతో!''

''ఏవిటది?''

''జీవితం-మనకు తెలిసిన నుయ్యి కాదు, జీవితం-నిరంతర ప్రవాహం!'' నిజమే! ఆటుపోట్లు, ఎత్తుపల్లాలు కలిగిన నిరంతర ప్రవాహం!

''నావైపు నుంచి ఇంకా సందేహాలున్నాయి!''

పకపకా నవ్వింది హేమంత. ''రా థియేటర్‌కి వెళుతూ మాట్లాడుకుందాం!''

''థియేటర్ ఏవిటి?''

''చెప్పలేదు కదూ! రికార్డింగ్ అండ్ రీ మిక్స్ థియేటర్! నాదే! రాజీవ్‌తో విడిపోయాక, సున్నా స్థాయి నుంచి మొదలుపెట్టి సాధించిన ప్రగతి!'' గర్వంగా చెప్పింది.

''నిజమా?''

''ఈరోజు ఒక సీరియల్ రికార్డింగ్ వుంది! డైరెక్టర్ ఎవరో తెలుసా..రాజీవ్!'' ముఖం కొంచెం పైకెత్తి నవ్వింది. ★

